VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 30-04-2024 సంపుటి : 06 సంచిక : 228 పేజీలు : 8 వెల : రూ



# పిట్ట కథల మంత్రిని ఇంటికి సాగనంపుదాం....







విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 29 తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డోన్ పట్టణంలో ప్రజా గళం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు అసెంబ్లీలో పిట్ట కథలు చెప్పే మంత్రి రాష్ట్రాన్ని అప్పులు దిశగా నడిపించి అప్పుల మంత్రిగా పేరు పొందారు అసెంబ్లీని తాకట్టు పెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా లేదని ఆయన అన్నారు అభివృద్ధి అంటే అప్పులు చేయడమా అని ఆయన ప్రశ్నించారు అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా ఉండాలని అది తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆయన అన్నారు మళ్లీ తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏడాదికి మూడు సిలిండర్లు వృద్ధాప్య పెన్షన్ నెలకు 4000 ఏప్రిల్ మే నెల ది వెయ్యి రూపాయలు కలిపి జూన్ లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని అన్నారు వికలాంగుల పెన్షన్ 6000 చేస్తామని అలాగే బీసీలకు 50 పైబడిన వారికి పెన్షన్ ఇస్తామని ఆయన అన్నారు డ్వాక్రా సంఘాలకు ప్రతి సంఘానికి 10 లక్షల రూపాయలు రుణ మంజూరు చేసి ఆదాయ అభివృద్ధి చేసే ప్రణాళికలు రచిస్తామని అందుకు సంబంధించిన వడ్డీ రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు బడికి పంపే ప్రతి తల్లికి తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఇద్దరు ఉంటే ఇద్దరికీ ముగ్గురు లేక నలుగురు ఉన్న ఏడాదికి 15000 చొప్పున నేరుగా వారి ఖాతాకు జమ చేస్తామని ఆయన అన్నారు అలాగే ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళ పైబడిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల చొప్పున అందచేస్తామని ఆయన తెలిపారు వైకాపా ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ తెచ్చి నెలకు 5000 రూపాయలు ఇస్తే నేను ఐటీ ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకునే ఉద్యోగం ఇచ్చానన్నారు అందుకే డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అలాగే పార్లమెంట్ అభ్యర్థి అయిన బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు డోన్ కు కొత్తగా పరిశ్రమలు రైతుల కొరకు కోల్డ్ స్టోరేజ్ లు తెచ్చి డోన్ ను ఆర్టికల్చర్ హబ్ గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు జలదుర్గాన్ని మండలం గా ఏర్పాటు చేస్తామన్నారు బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు జగన్ మోహన్ రెడ్డి గతంలో కోడి కత్తి డ్రామా లాగనే ఇప్పుడు గులకరాయి డ్రామా వేస్తున్నారు అన్నారు ప్రజా వేదిక కూల్చడం మొదలుపెట్టి అమరావతి తో సహా పోలవరం మొత్తం సర్వనాశనం చేశారన్నారు ఒక్క ఛాన్స్ అన్నాడు ముద్దులు పెట్టాడు బుగ్గలు నిమరాడు ఐదు సంవత్సరాలు పిడిగుద్దులు గుద్దాడు మరో ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మారుస్తారు ఎద్దేవా చేశారు లిక్కర్ ధరలు అధికంగా పెంచి ఏకంగా మందుబాబులను 25 సంవత్సరాలు తాకట్టు పెట్టి తెచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైకాపా మాత్రమే అన్నారు బుగ్గన మాత్రం అవినీతి సొమ్ము దేశ విదేశాల్లో దాచారన్నారు. తాము అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై చేస్తానని ఉద్యోగస్తులకుపిఆర్సిఇస్తాననిఅంగన్వాడీలకుహోంగార్డులకు అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామన్నారు అప్పుల ఊబిలో ముంచిన మంత్రిని ఇంటికిసాగనంపి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి బైరెడ్డి శబరిలను గెలిపించాలని ఆయన కోరారు ధర్మవరం సుబ్బారెడ్డి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నడిపించాడని అలాంటి నాయకుని నేనెప్పుడూ గుర్తుపెట్టుకుంటానని సుబ్బారెడ్డి అభిమానులంతా కోట్ల గెలుపుకు కృషి చేయాలి సుబ్బారెడ్డి పేదవాడికి ఇస్తానన్నఇంటి స్థలం నేను ఇస్తూ అందులో ఇల్లు నిర్మించి ఇస్తానని హామీఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పట్టణ గ్రామీణ ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## మోడీని అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్ తిరస్కృతి

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది. న్యాయమూర్తి సచిన్ దత్తా ఆయన వినతిని కొట్టివేశారు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను 'చొరబాటుదారులు' అనడానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. "తల్లులు, సోదరీమణుల బంగారం లెక్కలేసి, సంపద సమాచారాన్ని సేకరించి, దానిని పున:పంపిణీ చేస్తానని కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది. వారు ఎవరికి పున:పంపిణీ చేస్తారు? ఇదివరలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ సంపదపై ముస్లింలదే ప్రధాన హక్కు అని అన్నారు" అని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'మీ కష్టార్జితం చొరబాటుదారులకు పోవాలా? దానిని మీరు ఆమోదిస్తారా?' అని కూడా మోడీ ప్రసంగంలో ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల సంఘం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. స్టార్ ప్రచారకులు తమ ప్రసంగంలో సంయమనం పాటించాలని పేర్కొంది.

## పొత్తు ధర్మం అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా డోన్ పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో నంద్యాల పార్లమెంట్ బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మదు పాల్గొన్నారు. హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అభిరుచి మదు పుష్పగుచ్ఛం అందించారు. అభిరుచి మధును ఆప్యాయంగా పలకరించారు. నంద్యాల పార్లమెంటు లో పొత్తులో భాగంగా ఉన్న అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. డోన్ తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ ,నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి నీ బిజెపి నాయకులు కలిశారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభలో స్టేజి పైకి అధికారికంగా అభిరుచి మధును పిలవడంతో స్టేజి పై ప్రజలకు అభివాదం చేశారు. మండు టెండలో బాబు ప్రసంగానికి ప్రజలు పోటెత్తారు. సభలో బాబు మాటలు ఎండను లెక్కచేయకుండా ప్రజలు ఆసక్తిగా విన్నారు. సభలో టిడిపి,వైసిపి మేనిఫెస్టో తేడాలు వివరించారు. రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రాజెక్టులు,ఉద్యోగాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు,ఉద్యోగ కల్పన,మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. దుష్టపాలనకు చమర గీతం పాడి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించండి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, 16 కమిటీల నోడల్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ సమర్థవంత పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే నెల 6, 7 తేదీలలో మరో మారు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు ర్యాంపులు లేని పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటికల్ సర్వేలైన్ టీములు మరింత చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు రెండు రోజుల కోసారి అన్ని టీములతో సమీక్ష నిర్వహించుకొని దిశా నిర్దేశం చేయాలని సూచించారు.

## బ్యాంక్ అకౌంట్ ద్వారా పెన్షన్ పంపిణీ

### 25 శాతం డోర్ టు డోర్ పంపిణీ

### జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వున్న నేపథ్యంలో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా సంబంధిత పెన్షన్ మొత్తం జమవుతుందని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు డోర్ టు డోర్ పంపిణీ కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్ లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బ ంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. అలాగే ప్రతి పెన్షన్ దారునికి వారి బ్యాక్ అకౌంటుకే అమౌంట్ జమ చేయబడుతుందన్నారు. పెన్షన్ దారుల వివరాలు ముందుగానే సచివాలయం అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి రావాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఏప్రిల్ 24వ తేదీలలో పెన్షన్ డోర్ డెలివరీ ద్వారా అందించిన వారందరికీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయబడును అలాగే మే ఒకటో తేదీ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వారందరికీ వారి వారి అకౌంట్లోకి డిబిటి ద్వారా పెన్షన్ బదిలీ చేస్తామన్నారు. ఈ పెన్షన్ మొత్తాన్ని పెన్షన్ దారులు మే 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. డోర్ డెలివరీ ద్వారా 51,187 పెంచందారులకు 14.72 కొట్లు, అలాగే డిబిటి ద్వారా 1,71,215 పెన్షన్ దారులకు 51.36 కోట్లు వెరసి మొత్తం జిల్లాలో 2,22,402 పెన్షన్ దారులకు 66.08 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 30-04-2024

## యువభారత్... వృద్ధ పాలకులు

భారత జనాభా 140 కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. ఇక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కూడా మనదే. ఇక జనాభా అత్యధికంగా ఉన్న యువ భారత్‌కు కొదువలేదు. మొత్తం జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే. సగటు వయసు 29 కన్నా తక్కువగా ఉంది. అందుకే భారత్‌ను యువ దేశం అని పిలుస్తారు. దేశం యువతది.. కానీ పాలకులు మాత్రం వృద్ధులు. 20 ఏళ్లుగా ఎన్నికైన ఎంపీల వయసు పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది.స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరు 17 లోక్‌సభలు పూర్తయ్యాయి. అంటే 17సార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1999లో 13వ లోక్‌సభ నుంచి 2019లో జరిగిన 19వ లోక్‌సభ వరకూ ఎంపికైన ఎంపీల సగటు వయసు 50 ఏళ్లు దాటింది. 2014, 2019 ఎన్నికల్లో ఎంపీలు అయిన వారిలో సగటు వయసు ఏకంగా 55 ఏళ్లు దాటింది.భారత దేశంలో ఎంపీగా పోటీ చేయడానికి అర్హత వయసును రాజ్యాంగం 25 ఏళ్లుగా నిర్ధారించింది. అయినా ఎన్నిక అవుతున్న వారు మాత్రం 50 ఏళ్లుదాటిన వారే కావడం గమనార్హం. వయసు మళ్లినవారు ఎక్కువవుతున్న కొద్దీ.. యువ ఎంపీల ప్రాధాన్యం తగ్గుతోంది. 17వ లోక్‌సభకు ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడైన ఎంపీ షఫీకర్ రెహ్మాన్ బార్క్. ఈయన ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఇక ఈ లోక్‌సభలో అత్యంత పిన్న వయస్కురాలు అయిన ఎంపీ చంద్రాని ముర్మ. ఒడిశాలోని కియోంజార్ స్థానం నుంచి గెలిచారు.2011 జనాభా లెక్కల ప్రకారం.. భారతీయ జనాభాలో 11 శాతం మంది 25?30 ఏళ్ల మధ్యవారే. 2019 లోక్‌సభలో ఈ వయసు వారు కేవలం 1.5 శాతం మంది కూడా లేదు. ఇక 2011 జనాభా లెక్కల ప్రకారం.. 25 శాతం కంటే ఎక్కువ మంది 25?40 మధ్య వయసు వారే ఉన్నారు. అయితే ఈ వయసు వారు 17వ లోక్‌సభలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నారు.ఇక ప్రస్తుతం 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. మరి ఈసారైనా యువతకు అంటే 25?40 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుందో లేదో చూడాలి. మరో వైపు పంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయంటే.. ప్రపంచమంతా మనవైపే చూస్తుంది. ప్రస్తుతం 18వ లోక్‌సభ కోసం సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది. ఈసీఈసారి ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములయ్యేందుకు ప్రవాస భారతీయులు ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా కేరళ నుంచి విదేశాలకు వెళ్లినవారిలో.. వేల మంది స్వదేశీ బాట పట్టారు. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఆశ్రయిస్తున్నారుఇక కేరళ రాష్ట్రంలో ఎన్నారై ఓటర్లుగా 89,839 మంది నమోదు చేసుకున్నారు. కోజికోడ్‌లో(సుమారు 36 వేలు), మళప్పురంలో(15 వేలు), కన్నూర్‌లో (13 వేలు)తోపాటు పళక్కడ్, వయనాడ్, వడకర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్నారు. వీరిని పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేందుకు రాజకీయ పార్టీలు విదేశాల్లోనూ ప్రచారం చేశాయి. స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశాయి.ఇక మాతృ దేశ భవిష్యత్‌ను నిర్దేవించే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించేందుకు కేరళ వాసులు స్వరాష్ట్రానికి వస్తున్నారు. కేరళలో అక్షరాస్యత శాతం కూడా ఎక్కువ. అందుకే ప్రజాస్వామ్యంపై గౌరవం కూడా ఎక్కువే. అందుకే ప్రనజాస్వామ్య పరిరక్షణకు మేమే సైతం అంటూ ఖర్చుకు వెనుకాడకుండా స్వదేశానికి తరలి వస్తున్నట్లు రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు ఎందుకంటే.. అన్ని పార్టీల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో యువ నేతలకు టిక్కెట్లు రావడం లేదు. ఫలితంగా ప్రజలు కూడా పార్టీల ప్రాతిపధికన నేతలను ఎన్నుకుంటున్నారు. మరి ఈసారైనా యువత ప్రాతినిధ్యం పెరగాలని కోరుకుందాం.

## అమలుకు సాధ్యం కానిమ్యానిఫెస్టోతో వస్తున్న కూటమి :నాగిని రవి సింగారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-ఎన్నికలవేళ పొత్తుల కూటమి మరోసారి అబద్దాలతో మీ వద్దకు వస్తుందని మేనిఫెస్టో అమలు చేయడంలో ఘోరంగా విఫలమై ఓడిన ఈ పొత్తుల కూటమి నాయకులను మరోసారి ఓడించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నాలుగో వార్డ్ ఓల్డ్ టౌన్ లో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ.. పేదల జీవితాలకు భరోసా కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీని అందించాలని కోరారు. పేదల జీవితాలకు భరోసా నిస్తున్న నవరత్నాలు ప్లస్ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్సిపిని మరో సారి గెలిపించాలని తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చూడాలంటే పేదల ప్రభుత్వం రావాలంటే, నంద్యాలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేయాలంటే మరోసారి మీా అందరి చల్లని ఆశీర్వాదాలను వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాశిమ్ ,హుస్సేన్ రెడ్డి, కోల చిన్న రామయ్య, సలాం ఖాన్, గౌండ రసూల్,మాలిక్, వేణుగోపాల్, మెకానిక్ వల్లి, తిరివీధి సురేష్, సముద్రాల కుమార్, అక్బర్ అలీ,పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామీ

### వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-2019 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామీ ధాటికి టీడీపీ కూటమి కొట్టుకు పోయిందని, మరోసారి 2024 ఎన్నికల్లో కొట్టుకు పోతుందని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో, మాటలతో, పొత్తులతో కలిసి ఎన్నికల్లో జగనన్నను ఢీ కొట్టేందుకు వస్తున్నారని, దీనిని బట్టి జగన్ మోహన్ రెడ్డి ఎంత భలవంతుడో, ధైర్యవంతుడో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పకనే చెబుతున్నారని శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. 2024 ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను వివరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ....2024 ఎన్నికల సందర్భంగా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో విశ్వసనీయతకు, మాటతప్పని మడమతిప్పని నాయకత్వానికి గొప్ప నమ్మకం లాంటిదన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ ఒక్కటి అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. వచ్చే సంవత్సరం నంద్యాలలో నర్సింగ్ కళాశాల, టీడీడీ కళ్యాణమండపం నిర్మాణం, 100కోట్లతో జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్, 174కోట్లతో గోరుకల్లు నుండి నీటి సరఫరా కోసం అమృత్ పథకం, 11కోట్లతో ఐటీఐ కళాశాల భవనాల నిర్మాణం కార్యక్రమాలను ప్రారంభించనున్నామని చెప్పారు. తాను చేసింది, చేయబోయేది ప్రజలకు ధైర్యంగా, నమ్మకంగా చెబుతున్నానని, ఫరూక్ చేసింది ఏమిటో చెప్పాలన్నారు. అపద్దపు మాటలు, మోసాలను తాము చెప్పాల్సిన అవసరత లేదని అన్నారు. తాను 3 సంవత్సరాలలో చేసిన పనిని 21 సంవత్సరాలు అధికారం లో ఉన్న ఫరూక్ ఏమి చేశారో ప్రజలకు తెలియజేయాల్సి ఉందన్నారు. రానున్న ఎన్నికలల్లో ప్రజలందరి దీవెనలు, భగవంతుని ఆశిస్సులతో రాష్ట్రంలో వైఎస్సార్సీపీ జెండాను ఎగురవేస్తామని, నంద్యాల పార్లమెంట్లో 7 నియోజకవర్గాల్లో వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు జాకీర్ హుసేన్, అనీల్ అమృతరాజ్, కౌన్సిలర్ మజీద్, ప్రదీప్ రెడ్డి , విశ్వనాథ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు తమ పెన్షన్ కొరకు గ్రామ/వార్డ్ సచివాలయములకు రానవసరము లేదు..

ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్.. ఎమ్మిగనూరు మునిసిపాలిటి లోని పెన్షన్ దారులు పెన్షన్ కొరకు ఎవరూ గ్రామ/వార్డ్ సచివాలయములకు రానవసరము లేదని, పెన్షన్ చెల్లింపు విధానము ప్రధానముగా రెండు పద్ధతులలో అనగా, 1) పెన్షన్ దారునికి నేరుగా వారి అకౌంట్ నకు పెన్షన్ జమచేయుట 2) అంగ వైకల్యము, తీవ్ర ఆరోగ్య సమస్యలు, మంచమునకే పరిమితమైన మెడికల్ పేషంట్ల వంటి వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా వారి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణి చేయుట వంటి విధానాల ద్వారా చేయబడునని, ఎవరికి బ్యాంకు అకౌంట్ ద్వారా అలాగే ఎవరికి వారి ఇంటి వద్దనే పెన్షన్ చెల్లించబడుతుందన్న వివరములు పేరు వారీగా జాబితాలు రేపటి దినమునందు తెలియజేయబడునని అలాగే ఎవరికైనాసరే బ్యాంక్ అకౌంట్ ద్వారా చెల్లింపు చేసే విధానములో సాంకేతిక/ఆధార్ సమస్యలు తలెత్తిన యెడల, సంబంధితులకు కూడా వారి ఇంటివద్దనే పెన్షన్ చెల్లించబడునని పెన్షన్ దారులు తమ పెన్షన్ పొందు విషయములో ఎటువంటి ఆందోళన చెందనవసరము లేదని ప్రభుత్వం వారు తెలియజేశారు.

## అనంతలో యం.పి., ఎమ్మెల్యే అభ్యర్థుల విస్తృత ప్రచారం..

### ప్రజల నుండి విశేష స్పందన ...

అనంతపురం నగరంలోనీ స్థానిక 13వ డివిజన్ లో వున్న ఉమనగర్ నందు అనంతపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్జల మల్లికార్జున తరపున వారి సతీమణి హేమలత, కుమారుడు పృథ్వీ, కోడలు భావన, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ఇంటింటింకి తిరిగి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటర్లను కలుస్తూ యం.పి అభ్యర్థి వజ్జల మల్లికార్జున గారిని మరియు ఇండియా కూటమి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ గారికి అమూల్యమైన ఓట్లను వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వినోద్, వజ్జల హర్ష, వజ్జల సుబ్బయ్య, హాజి బషీర్ అహ్మద్, నగర మైనార్టీ అధ్యక్షుడు శార్మస్ వలి, మున్ని, బాబు, సాంబ మరియు సీపీఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత.. బైకు సీజ్...




నందవరం ఏప్రిల్ 29 విభారె న్యూస్.. నందవరం మండలం నాగలదిన్నె గ్రామం వద్ద గల చెక్ పోస్ట్ ఎస్సై తిమ్మయ్య తనిఖీలు నిర్వహించారు. ఈరోజు ధర్మాపురం గ్రామానికి చెందిన నడిపి రంగన్న కర్ణాటక నుంచి బైకుపై మద్యం ప్యాకెట్లు తీసుకొస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అతని వద్ద ఉన్న 192 మద్యం ప్యాకెట్లు, బైకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


## శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం..



శ్రీశైలం ఏప్రిల్ 29 విభారె న్యూస్..సోమవారం రోజు శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ.1,00,000/-లను బి. రామకృష్ణ కృష్ణా జిల్లా వారు అందజేశారు.ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఎం ఫణిధర ప్రసాదుకు అందజేయడం జరిగింది. వీరికి దేవాలయం వారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాన్ని అందజేసి స్వామి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చారు.

## ఏ పెన్షన్ దారుడు కూడా సచివాలయంకు వెళ్ళవలసిన అవసరం లేదు

### నిరంజన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29-ఏ పెన్షన్ దారుడు కూడా సచివాలయం కు పెన్షన్ కోసం వెళ్ల వలసీన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 మే 1 వ తేదీన ఉదయం 10:30 గంటలకు75 శాతంపెన్షన్లు పెన్షన్ దారులకు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లకు జమ చేయటం జరుగుతుందన్నారు . మిగిలిన 25 శాతం పెన్షన్లు వికలాంగులు దీర్ఘకాలిక వ్యాది గ్రస్తులకు, నడవలేని వారికి, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . బ్యాంక్ ఖాతాలకు జమ చేయబడిన మొత్తాలలో ఏకారణం చేతనైన రిజెక్ట్ అయిన వాటికి మళ్ళీ మే 3వ తేది నాడు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్ళి పెన్షన్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి పెన్షన్ కొరకు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. అలాగే ఇప్పటి వరకు 560 మంది వాలంటీర్లు రాజీనామ పత్రాలను అందజేశారని వాటిలో 490 మంది వాలంటీర్ల రాజీనామాలనుఆమోదించామనిఅన్నారు.ఇంకా60మంది రాజీనామా పత్రాలను విచారణ జరిపి అమోదిస్తామని కమిషనర్ అన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే వైయస్సార్ పార్టీ అభ్యర్థుల ధ్యేయం..

### - శ్రీమతి బుట్టా సాహితి వెల్లడి..

ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..సోమవారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలో గల,27వ వార్డ్ నందు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిని బివై.రామయ్య ల అభ్యర్థిత్వాలను ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోడలు శ్రీమతి బుట్టా సాహితి బలపరిచారు.ఈ ప్రచారం,వైసీపీ పార్టీ ముఖ్యనేతలు,కార్యకర్తలు,నాయకులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# మ్యానిఫెస్టో వార్...

విజయవాడ, ఏప్రిల్ 29 ఏపీలో పోలింగ్ కు రెండు వారాల వ్యవధి మాత్రమే ఉంది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈరోజు ఏపీ సీఎం జగన్ వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేశారు. దీనిపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. అద్భుతమని వైసిపి శ్రేణులు చెబుతుండగా.. విపక్షాలు మాత్రం బాగాలేదని చెబుతున్నాయి. అయితే తటస్టులు, ఏ పార్టీకి చెందినవారిలో మాత్రం బలమైన చర్చ నడుస్తోంది. అయితే ఊహించినంత స్థితిలో జగన్ మేనిఫెస్టో లేకపోవడం మైనస్ గా మారింది. ఇంతకుముందే టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. దీంతో తాజాగా జగన్ ప్రకటించిన మేనిఫెస్టోతో.. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను బేరీజు వేసుకొని.. ఏది మంచిదా? ఏది మంచిది కాదా? అని చర్చించుకుంటున్నారు.ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే ఉచిత పథకాలు అమలు చేయాలన్నది వైసిపి అభిమతం. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం చేసిన పని ఇదే. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైసీపీ సక్సెస్ అయ్యింది. అదే సమయంలో అభివృద్ధి చేయలేదన్న అపవాదును కూడా మూటగట్టుకుంది. ఇటువంటి సమయంలో వైసీపీ మేనిఫెస్టో ను భారీగా ఊహించుకున్నారు ఏపీ ప్రజలు. కానీ ఇప్పుడున్న పథకాలను కొనసాగిస్తామని.. వాటికి కొద్దిపాటి మొత్తాలను పెంచి జగన్ మేనిఫెస్టోను ప్రకటించారు. అమ్మ ఒడి, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు రుణాలు వంటి వాటి విషయంలో ఇప్పుడు ఇస్తున్న మొత్తానికి.. కొద్దిపాటి నిధులను పెంచి అమలు చేస్తామని జగన్ ప్రకటించారు. కేవలం రెండు పేజీల్లో.. 9 అంశాలను పరిగణలోకి తీసుకుని మేనిఫెస్టోను రూపొందించారు. అయితే ప్రజలకు భారీ అంచనాలు ఉన్న నేపథ్యంలో.. ఈ మేనిఫెస్టోలో భారీ ఊరట దక్కలేదు. భారీ కేటాయింపులు ప్రకటించలేదు. ఒక విధంగా చెప్పాలంటే వైసీపీ శ్రేణులకే ఈ మ్యానిఫెస్టో అంతగా నచ్చలేదని తెలుస్తోంది. అయితే ఈ మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో ప్రకటించి ఉంటే.. జగన్ పాలనలో అభివృద్ధికి చోటు లేదన్న విపక్షాల విమర్శలకు మరింత ఊతం ఇచ్చినట్లు అవుతుంది. అందుకే జగన్ వెనుకడుగు వేసినట్లు సమాచారం.అయితే ఇప్పటికే టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. కానీ ఆశించిన స్థాయిలో మైలేజ్ రావడం లేదు. అయితే తాజాగా వైసిపి మేనిఫెస్టో ప్రకటనతో.. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి బలంగా వెళ్లే అవకాశాలు ఉన్నాయి. చంద్రబాబు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పేద, సామాన్య వర్గాలకు ఇది ఊరట కలిగించే విషయం. మరోవైపు చదువు ప్రోత్సాహకానికి 20వేల రూపాయల చొప్పున సాయం అందిస్తానని ప్రకటించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. అటు సాగు భరోసా కింద రైతుకు 20వేల నగదు అందిస్తామని చెప్పుకొచ్చారు. అయితే వీటికి మించి జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తారని అంతా భావించారు. కానీ గత మేనిఫెస్టోకే కొద్దిగా మెరుగులు దిద్ది ప్రకటించడంతో టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు హైలెట్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు కేవలం సూపర్ సిక్స్ పథకాలను మాత్రమే టిడిపి ప్రకటించింది. ఇప్పుడు టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించే ఛాన్స్ ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి భాగస్వామ్య పార్టీగా ఉండడంతో.. కేంద్ర పథకాలు కలిపి.. సంక్షేమ పథకాలకు భారీ కేటాయింపులు జరిపి ప్రకటించే ఛాన్స్ ఉంది. అదే జరిగితే టిడిపి మేనిఫెస్టో కే ప్రజల మొగ్గు చూపే ఛాన్స్ ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కడపలో టఫ్ ఫైట్...

కడప, ఏప్రిల్ 29 : కడపలో వైసీపీ పరిస్థితి ఏంటి? గత రెండు ఎన్నికల మాదిరిగా స్వీప్ చేస్తుందా? ప్రస్తుతం ఆ పరిస్థితి ఉందా?ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అపజయం నాటి నుంచి.. కడప జిల్లా చర్చనీయాంశంగా మారింది. షర్మిల కాంగ్రెస్ లోకి ఎంట్రీ, వివేకానంద రెడ్డి హత్య అంశం, టిడిపి, జనసేన, బిజెపి కూటమి కట్టడం తదితర కారణాలతో వైసిపి వెనుకబడిందన్న విశ్లేషణలు ఉన్నాయి. అనూహ్యంగా కడప జిల్లాలో టిడిపి పుంజుకుందన్న సంకేతాలు వస్తున్నాయి. గత రెండు ఎన్నికల కంటే.. ఈసారి టిడిపి శ్రేణులు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి.ముస్లిం, క్రిస్టియన్లలో ఘనమైన మార్పు కనిపిస్తోంది. కాంగ్రెస్ వైపు ఆ రెండు వర్గాలు చూస్తున్నట్లు తెలుస్తోంది. క్రాస్ ఓటింగ్ బెడద ఉంటుందన్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి.గత ఐదు సంవత్సరాలుగా పులివెందుల మినహా మిగతా నియోజకవర్గాల్లో అభివృద్ధి పెద్దగా కనిపించలేదు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు. ఇప్పుడు ఇవే కీలకంశాలుగా మారాయి. కడప ప్రజలు బాహటంగానే తమ అభిప్రాయాలను చెబుతున్నారు. కడప, మైదుకూరు, ప్రొద్దుటూరులో టిడిపికి మొగ్గు కనిపిస్తోంది. కమలాపురం జమ్మలమడుగులో హోరాహోరీ ఫైట్ ఉంటుంది. బద్వేలులో వైసీపీకే ఛాన్స్ కనిపిస్తోంది. ఓవరాల్ గా గతం కంటే టిడిపి పుంజుకున్నట్లు స్పష్టమౌతోంది.కడప అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా మాధవి రెడ్డి, వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అంజాద్ బాషా పోటీ చేస్తున్నారు. గత రెండు ఎన్నికల్లో అంజాద్ బాషా గెలుపొందుతూ వచ్చారు. ఎన్నికల్లో కడప ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ నుంచి అఫ్జల్ ఖాన్ అనే ముస్లిం అభ్యర్థి బరిలో దిగారు. షర్మిల కాంగ్రెస్ పగ్గాలు తీసుకోవడం, మైనారిటీ అభ్యర్థి కావడం, వైసీపీ ఓట్లు భారీగా చీల్చే అవకాశం ఉంది. అందుకే ఇక్కడ టిడిపి అభ్యర్థికి ఎడ్జ్ కనిపిస్తోంది.ప్రొద్దుటూరులో టిడిపి వైపు మొగ్గు ఎక్కువగా ఉంది. ఇక్కడ నుంచి టిడిపి అభ్యర్థిగా వరదరాజుల రెడ్డి పోటీ చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బరిలో ఉన్నారు. ఈయనపై అవినీతి,అక్రమాల ఆరోపణలు ఉన్నాయి. టిడిపి బీసీ నేత హత్యతో.. బీసీ సామాజిక వర్గాలు వైసిపి పై వ్యతిరేకతతో ఉన్నాయి. ఎక్కువమంది ప్రజలు టిడిపి వైపే మొగ్గు చూపుతున్నట్లు సర్వేలు సైతం తేల్చి చెబుతున్నాయి.

# ఏపీని లైట్ గా తీసుకున్న బీజేపీ

విజయవాడ, ఏప్రిల్ 29,ఏపీని బిజెపి లైట్ తీసుకుంటోందా? అందుకే కూటమిని పట్టించుకోవడం లేదా? బిజెపి అగ్ర నేతలు ప్రచారానికి రాకపోవడానికి అదే కారణమా? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మూడు పార్టీలు కూటమి కట్టిన తర్వాత ప్రధాని మోదీ చిలకలూరిపేట సభకు హాజరయ్యారు. చంద్రబాబు, పవన్ లతో వేదిక పంచుకున్నారు. అయితే నెల రోజులు గడుస్తున్నా? ప్రధాని మోదీ ఏపీ వైపు చూడకపోవడం కొద్దిపాటి అనుమానాలకు తావిస్తోంది.ఆరు నెలల కిందట తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ సుడిగాలి పర్యటన చేశారు. కానీ ఏపీ విషయానికి వచ్చేసరికి? అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై రకరకాల విశ్లేషణలు ప్రారంభమయ్యాయి.గత ఎన్నికలకు ముందు చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. ప్రధాని మోదీని విభేదించారు. ఆ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసి మూల్యం చెల్లించుకున్నారు. తాను ఏ తప్పు చేశానో గుర్తించుకున్నారు. అందుకే మరోసారి ఎన్డీఏలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. చివరకు ఎన్నికల ముంగిట బిజెపి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఎన్డీఏలో చేరికకు మార్గం సుగమం అయ్యింది. బిజెపితో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చినా ప్రచారం విషయంలో మాత్రం.. బిజెపి అగ్రనేతల నుంచి అనుకున్నంత స్థాయిలో సాయం దక్కడం లేదు. ఇంతవరకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటన షెడ్యూల్ ఖరారు కాలేదు. కానీ ఇదే సమయంలో తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి మాత్రం బిజెపి అగ్ర నేతలు క్యూ కడుతుండడం విశేషం.తెలంగాణలో బిజెపి ఒంటరి పోరాటం చేసింది. జనసేనతో పొత్తు పెట్టుకున్నా.. ప్రధాన పార్టీగా బిజెపి ఉండేది. అందుకే బిజెపి అగ్రనేతలు సైతం తెలంగాణ ఎన్నికల విషయంలో ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ప్రధాని మోదీ వరుస ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. అయితే అక్కడ గెలిస్తే బిజెపి అధికారం చేపట్టడానికి అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక తరువాత ఆ జాబితాలో తెలంగాణ చేరుతుంది. అందుకే అక్కడ ఎలాగైనా అధికారంలోకి రావాలని బిజెపి అగ్రనేతలు భావించారు. వ్యూహంలో భాగంగానే అక్కడ వరుస పర్యటనలు చేశారు.తెలంగాణతో పోల్చుకుంటే ఏపీలో విభిన్న పరిస్థితి ఉంది.

ఇక్కడ పొత్తులతో ముందుకెళ్తోంది. పొత్తులో సింహభాగం ప్రయోజనాలు ప్రధాన పార్టీ అయిన టిడిపికి దక్కుతాయి. అందుకే బిజెపి అగ్ర నేతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు తామెందుకు ప్రయత్నించాలన్నది బిజెపి అగ్ర నేతల వాదనగా తెలుస్తోంది. ఏప్రిల్ 30 తో పాటు మే 3,4 తేదీల్లో ప్రధాని తెలంగాణలో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏపీ విషయంలో మాత్రం ఎంతవరకు స్పష్టత లేదు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు బిజెపి ఒంటరి పోరు చేస్తుండగా.. పొత్తులో భాగంగా ఏపీలో ఆరు పార్లమెంట్ స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తోంది. అందుకే ఏపీ కంటే తెలంగాణకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే బిజెపి అగ్ర నేతలు ప్రచారానికి రాకపోవడం ఏపీలో కూటమి పార్టీలకు కాస్త ఇబ్బందికరమే

# చీపురుపల్లి సెంటిమెంట్ కొనసాగేనా

విజయనగరం, ఏప్రిల్ 29 ఆ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న సెంటిమెంట్ తెరమీదకు రావడంతో చీపురుపల్లిలో ఎన్నికలు మరింత ఆసక్తిగా మారాయి.సుమారు ఐదు దశాబ్దాలుగా ఒక్కసారి మినహా మిగిలిన అన్ని ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే రెండు పార్టీలకు సవాలుగా మారిన ప్రస్తుత ఎన్నికల్లో కూడా అదే సెంటిమెంట్ కొనసాగితే అక్కడ ఏ పార్టీ అభ్యర్థి గెలవబోతున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. ఈ నియోజకవర్గంలో 1972లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి రైతు పైడప్పనాయుడు గెలుపొందగా, ఆ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1978లో కాంగ్రెస్ (ఐ)నుండి చిగిలివల్లి శ్యామలరావు పోటీ చేసి గెలుపొందగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.అనంతరం 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983 నుండి 1999 ఎన్నికల వరకు వరుసగా ఇక్కడ టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా, 1989 మినహా వరుసగా టీడీపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ వచ్చింది. 1983లో త్రిపుర వెంకటరత్నం, 1985 లో కెంబూరి రామ్మోహనరావు, 1989 లో టంకాల సరస్వతమ్మ, 1994, 1999 లో గద్దె బాబురావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989 మినహా ప్రతి ఎన్నికల్లో కూడా టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ వచ్చింది.ఆ తర్వాత జరిగిన 2004లో ఇక్కడ కాంగ్రెస్ నుండి బొత్స సత్యనారాయణ పోటీ చేసి గెలుపొందగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి ప్రభుత్వ ఏర్పాటు చేసింది. 2014లో టీడీపీ నుండి కిమిడి మృణాళిని గెలుపొందగా, ఆ ఎన్నికల్లో కూడా టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఆ తర్వాత జరిగిన 2019


ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఎన్నికవ్వగా, ఆ ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.ఇలా వరుసగా దాదాపు ఐదు దశాబ్దాల పాటు ఇక్కడ అభ్యర్థులు ఏ పార్టీ నుండి గెలుపొందితే, ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సెంటిమెంట్ గా వస్తుంది. దీంతో ప్రస్తుతం వైసీపీ నుండి బొత్స సత్యనారాయణ పోటీ చేయగా, టీడీపీ నుండి మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు బరిలో ఉన్నాడు. దీంతో ఇరువురి అభ్యర్థుల్లో ఎవరు గెలుస్తారు? పాత సెంటిమెంట్ ఈ ఎన్నికల్లో కూడా కొనసాగితే అక్కడ గెలిచే అభ్యర్థి ఎవరు? ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది? అనే అంశం ఉత్కంఠగా మారింది.

# సెంటిమెంట్ కు ఫుల్ స్టాప్...

భీమిలి, ఏప్రిల్ 29 : ఏపీలో కీలక నియోజకవర్గాల్లో భీమిలి ఒకటి. ఇక్కడ నుంచి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. వైసీపీ నుంచి అవంతి శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. ఈయన కూడా మాజీ మంత్రి కావడంతో.. ఇద్దరి మధ్య గట్టి ఫైట్ ఉంది. వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలవాలని గంటా శ్రీనివాసరావు గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎన్నికల్లో గంటా శ్రీనివాసరావుకు టికెట్ దక్కదని అంతా భావించారు. కానీ చివరి వరకు భగీరథ ప్రయత్నం చేసిన గంటా శ్రీనివాసరావు టికెట్ దక్కించుకోగలిగారు. ఇప్పుడు తప్పకుండా విజయం సాధిస్తానన్న ధీమాతో ఉన్నారు. ఇక్కడ అవంతి శ్రీనివాసరావు పై గెలుపొందేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో.. మరోసారి పోటీ చేయరు గంటా. కానీ ఈసారి ఆ ఆనవాయితీకి బ్రేక్ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసిన భీమిలి నుంచి మరోసారి బరిలో దిగారు. 1999లో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి తరుపున తొలిసారిగా పోటీ చేశారు. ఎంపీగా గెలిచారు. 2004లో చోడవరం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందారు. పిఆర్పి కాంగ్రెస్లో విలీనం కావడంతో మంత్రి పదవి చేపట్టారు. 2014లో టిడిపిలో చేరి భీమిలి నుంచి పోటీ చేసిన శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. చంద్రబాబు క్యాబినెట్లో చోటు దక్కించుకున్నారు. 2019లో విశాఖ నార్త్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు భీమిలి నుంచి మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.అయితే గతం మాదిరిగా భీమిలి నుంచి గెలుపు అంత సునాయాసం కాదు. కానీ ఇక్కడ జనసేనకు బలం ఎక్కువగా ఉంది. అందుకే జనసేన కీలక నాయకులను వైసీపీలో చేర్పించారు. వలస పక్షులను భీమిలి ప్రజలు నమ్మరంటూ అవంతి శ్రీనివాసరావు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అయితే తాను భీమిలి వాడినని.. గతంలో గెలిచి ఎంతో అభివృద్ధి చేసిన విషయాన్ని గంటా శ్రీనివాసరావు గుర్తు చేస్తున్నారు. మరోవైపు వైసీపీలో ఉన్న విభేదాలను గంటా శ్రీనివాసరావు క్యాష్ చేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులను టిడిపిలోకి రప్పిస్తున్నారు.

# షర్మిళ దూకుడెందుకు...


కడప, ఏప్రిల్ 29 సోదరి షర్మిలను జగన్ లైట్ తీసుకున్నారు.ఏం చేస్తుందిలే అని భావించారు. తన ముందు ఆమె ఎంత అని తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఆమె ఒక పట్టాన విడిచి పెట్టడం లేదు. ముఖ్యంగా బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యపై గట్టిగానే మాట్లాడుతున్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో ఆమె ద్వారా గట్టిగానే డ్యామేజ్ కలుగుతోంది. అందుకే ఆమెను కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. చివరకు ఆమె వివేకా హత్య గురించి ప్రస్తావించకుండా చేయాలని కోర్టును ఆశ్రయించారు. అయినా సరే ఆమె వెనక్కి తగ్గడం లేదు. దీంతో ఆమెను ఎలా కంట్రోల్ చేయాలో జగన్కు



తెలియడం లేదు. ఈ అయోమయ స్థితిలో ఏవేవో మాటలు చెబుతున్నారు. మొన్నటికి మొన్న సోదరి పసుపు చీర ధరించడం పై కూడా వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగకుండా ఇప్పుడు షర్మిల పర్యటనకు పోలీసుల నుంచి సహాయ నిరాకరణ ఎదురయ్యేలా ఆదేశాలు ఇచ్చారని ప్రచారం జరుగుతోంది.పులివెందులలో జగన్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సోదరి షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థులకు ఆమె చేతులు కలిపారని కూడా ఆరోపించారు. దీనిపై షర్మిల కూడా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అయితే అలా స్పందించిన మరుసటి రోజు ఆమెకు పోలీసుల నుంచి సహాయ నిరాకరణ ఎదురయ్యింది. దెందులూరు లో షర్మిల సభ అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేయడంలో పోలీసులు చేతులెత్తేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే షర్మిల కాన్వాయ్ గంటకు పైగా ట్రాఫిక్ లో చిక్కుకుంది. ఇలా సభ ముగిసిందో లేదో పోలీసులు అక్కడ నుంచి జారుకున్నారు. కనీసం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు కూడా ప్రయత్నం చేయలేదు. దీంతో షర్మిల ఎస్పీకి ఫోన్ చేసినా స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులే ట్రాఫిక్ ను క్లియర్ చేసుకోవాల్సి వచ్చింది.తనకు ఎదురవుతున్న పరిణామాలతో షర్మిల కూడా వైసీపీ సర్కార్పై విమర్శల జడివాన కురిపిస్తున్నారు. జగన్ పై సైతం అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. జగన్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసుడు కాదని.. ప్రధాని మోదీ వారసుడంటూ చేసిన వ్యాఖ్యలు ఎక్కువ వైరల్ అవుతున్నాయి. ప్రత్యర్థులు పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. షర్మిల ఈ తరహా వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళ్తుండడంతో జగన్ సైతం ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అందుకే షర్మిల విషయంలో ఎటువంటి రాజీవద్దని.. ఆమె తమ కుటుంబ సభ్యురాలు అని మినహాయింపు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకే ఇప్పుడు పోలీసు తో పాటు ఇతర వ్యవస్థలు సహాయ నిరాకరణ చేస్తున్నాయని తెలుస్తోంది. ప్రచారపర్వం తుది అంకానికి వచ్చిన తరుణంలో.. షర్మిల అంటేనే జగన్ భయపడిపోతున్నట్లు సమాచారం. అయితే షర్మిల సభలకు ఆంక్షలు, సహాయ నిరాకరణ మొదటికే చేటు తెస్తాయని.. వైసిపి మెడకు చుట్టుకోవడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కూటమిని గెలిపించుకోవాలి-బాలకృష్ణ

తిరుపతి,రేణిగుంటలో స్వర్ణాంధ్ర సాకార యాత్ర జరిగింది. ఈ కార్యక్రమానికి జనాలు భారీగా తరలివచ్చారు. హిందూపురం ఎమ్మెల్యే బాల కృష్ణ మాట్లాడుతూ యువత మేల్కొనాలి..కూటమిని గెలిపించుకోవాలి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అడుగుజాడలో నడిచిన వ్యక్తి చంద్రబాబు. ప్రజల కోసమే నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు. వైసిపి లాంటి ప్రభుత్వాన్ని తెలుగు ప్రజలు గతంలో ఎప్పుడూ చూడలేదు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించండి. లోటు బడ్జెట్ తో అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. ఎపికి ఒక్క పరిశ్రమ గత ఐదేళ్ళలో రాలేదు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చింది చంద్రబాబు. సిద్దం..సిద్ధమని ప్రజలను మరోసారి మోసం చేసేందుకు జగన్



సిద్ధమయ్యాడు. యువతను గంజాయికి బానిస చేశారు. రైతులను నట్టేట ముంచారని అన్నారు.రైతుల ఆత్మహత్యలు దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఇక నీ ఆటలు సాగవు జగన్. రాబోయే ఎన్నికల్లో నీ నడ్డివిరిచేందుకు జనం సిద్ధంగా ఉన్నారు జగన్. అందరూ ఒక్కటై జగన్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. అభివృద్ధి–అరాచకమా, స్వర్ణయుగమా–రాతియుగం కావాలా ప్రజలే ఆలోచించండి. సూపర్ సిక్స్ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్ష. ఇచ్చిన మాట ఖచ్చితంగా చంద్రబాబు నెరవేరుస్తారు. జగన్ మేనిఫెస్టో అంతా బూటకమే..రౌడీ రాజ్యం మనకొద్దు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిపై హత్యాయత్నం చేయడం దారుణం.

# కేసీఆర్ ఖచ్చితంగా జైలుకు పోతాడు

మునుగోడు,మద్యం కుంభకోణంలో కవిత జైలుకెళ్ళిందని రానున్న రోజుల్లో కాలేశ్వరం అవినీతి పై ధరణి కుంభకోణం పై కేసీఆర్ కేటీఆర్ కచ్చితంగా జైల్లోకి వెళ్తారని, కెసిఆర్ అనాలోచనల వల్లనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా మిగిల్చారు అని ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి అన్నారు మునుగోడు నియోజకవర్గం లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్యనేతల భారీ చేరికలు, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరుగురు నారాయణపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బిఆర్ఎస్ ముఖ్య నేతలు,సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో కి చేరికలు జరిగాయిఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేశారు.. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మరియు సాధారణ ఎన్నికల్లో కూడా ఫోన్ ట్యాపింగ్ చేశారు దీనికి బాధ్యులైన వారు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారు... ప్రజల్లో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంది నాలుగు నెలల క్రితం రాష్ట్రంలో ఎలాగైతే అధికారం ఇచ్చారు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా 14 ఎంపీ సీట్లు గెల్చుకొని తీరుతామని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు

## బుధవారం అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామివారికి అనఘాష్టమి వ్రతం..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 విభారె న్యూస్.01-05-2024వ తేదీన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు బుధవారం అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అనఘాష్టమి వ్రతం నిర్వహించబడును.ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుంది ఉద్యోగము, వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి, విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొలగిపోయి, సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామివారి అనుగ్రహం కలుగుతుంది. అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి దత్త ఫలం భక్తాదులు కట్టుకొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహమును పొందగలరని కోరుకుంటున్నాము.అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సామూహికంగా -200/-సంకల్పం -116/-దత్త హోమం ప్రధానంగా:- 3500/- హోమ సంకల్పం:- 116/- వివరములకు సంప్రదించగలరు.9440533770దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777

## వైసీపీలో చేరిన పరమాన్ దొడ్డి గ్రామం టిడిపి నాయకులు...



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..సోమవారం రోజు ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామం లో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక సమక్షంలో మండల అధ్యక్షుడు బి.ఆర్ బసిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం పరమానందొడ్డి గ్రామం టిడిపి నాయకులు తెలుగు చిన్న నరసన్న, తెలుగు రామాంజనేయులు,తెలుగు గోవిందు, తెలుగు రంగన్న, తెలుగు హనుమంతు,టిడిపిని వీడి వైయస్సార్ పార్టీలో చేరడం జరిగింది.వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పరమాన్ దొడ్డి గ్రామ వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, గొల్ల రంగన్న, బోయ అనుమప్ప,చాకలి ఈరన్న, చాకలి మల్లయ్య, నరసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయం..

**నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి..**



ఎమిగనూరు ఏప్రిల్ 29 విభారే న్యూస్..సోమవారం రోజు ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పనివి కూడా ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేశామన్నారు.ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని అన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక ని భారీ మెజార్టీతో గెలిపించాలాని కోరారు.ఈ కార్యక్రమంలో కడిమెట్ల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే ఎమ్మెల్యే శ్రీమతి బుట్టా రేణుకకు బ్రహ్మారథం పట్టిన మండల,గ్రామ ప్రజలు



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..ఎమ్మిగనూరు మండలం వేంకటగిరి,బనవాసి ఫారం, పరమాన్ దొడ్డి, నక్కలమిట్ట, గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక కి రోడ్ షో లో గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమవారం ఉదయం ఎమ్మిగనూరు మండలం వేంకటగిరి, బనవాసి ఫారం, పరమాన్ దొడ్డి, నక్కలమిట్ట గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే వచ్చాయన్నారు జగనన్న అంటే మన నమ్మకం అని, జగనన్ననే మన భవిష్యత్తు అని పిలుపునిచ్చారు.. గతంలో టిడిపి ప్రభుత్వంలో పథకాలు లబ్ధిపొందాలంటే జన్మభూమి కమిటీ మధ్యవర్తుల ద్వారా లంచాలు ఇస్తేనే పథకాలు అందేవి అని, కానీ ఇప్పుడు అలాంటిది లేకుండా అర్హులైన లబ్దిదారులకు ప్రతివారికీ పథకాలు వస్తున్నాయని అన్నారు.. జగనన్న ప్రభుత్వంలో వృత్తులు చేసేవారికి, మహిళ సంఘాలకు, విద్యార్థులకు, వృద్దులకు ఇలా అందరికి అన్ని వర్గాలకు, అన్ని మతాల వారికి, కులాల వారికి లబ్ది చేకూరిందని అన్నారు. మీ అమూల్యమైన ఓట్లను మంచి చేసే జగనన్నకే ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు, ఎంపీ అభ్యర్థి అయిన బి వై. రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకువేసివేయించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారం లో, మండల అధ్యక్షుడు బి ఆర్ బసిరెడ్డి,సోగునూరు బీమిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు,ఆయా గ్రామ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంని కలవాలని ఉంది..

**– వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక ను కలిసిన కర్నూలు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ లింగన్న..**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ అసోసియేన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త అయినటువంటి బుట్టా రేణుక ని సిఆర్పిఎఫ్ కర్నూలు జిల్లా కన్వీనర్ లింగన్న కలిసి ప్రజా సంకల్ప యాత్రలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిశారని ఆయనతో కలిసి ప్రభుత్వ వచ్చిన తర్వాత బ్యాక్లాగ్ పోస్టు ఇప్పించమని కోరనని ఆయనను కలవడానికి ఇంతవరకు వీలు కాలేదని మీరు ఎమ్మినూరు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నాకు సీఎంను కల్పించే అవకాశం కల్పించాలని లింగన్న కోరారు అందుకు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బుట్టా రేణుక స్పందిస్తూ నేను గెలిచిన వెంటనే నేను సీఎం దగ్గరకు కచ్చితంగా తీసుకువెళ్లి నీ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కన్వీనర్ లింగన్న మాట్లాడుతూ నాకు గత సంవత్సరం వివాహం అయిందని నేను 1999 నుండి మా సొంత గ్రామంలోనే పాఠశాల దగ్గర ట్యూషన్ చెప్పుకుంటూ ఉండేవాడినని నాకు జీవనాధారం చాలా కష్టమైందని లింగన్న ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బుట్టా రేణుక స్పందిస్తూ కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నా యొక్క సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తారని హామీ ఇచ్చారు

# సంక్షేమాభివృద్ధికి పట్టం కడుదాం.. - బుట్టా ప్రతుల్..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..సోమవారం రోజు ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజిహళ్లి గ్రామం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక కుమారుడు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారంలో బాగంగా బుట్టా ప్రతుల్ ప్రతి ఇంటికి వెళ్లి ,పార్లమెంట్ అభ్యర్థి బివై. రామయ్య,ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు.బుట్టా ప్రతుల్ వారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతి రహిత పాలన అందించారని కుల,మత,రాజకీయాలకు అతీతం గా ప్రతి గడపకి చేరవేస్తామని గుర్తు చేశాను. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది .ఈ ప్రచారంలో గోనెగనీడ్ల మం డలం యూత్ నాయకులు బందే నవజ్, యువ నాయకులు రవి కుమార్ నాయుడు ,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ దొరబాబు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్,సర్పంచ్ రాముడు, తిరుమల్ రెడ్డి,మహేశ్వర రెడ్డి, బందేనవాజ్, ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 3,4 వార్డుల యువకులు..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 విభారె న్యూస్.. నగరానికి చెందిన మూడు, నాలుగు వార్డులకు చెందిన బండి మెట్ట, చిత్తారి వీధికి చెందిన యువకులు ఇలియాస్, దావుద్, అబ్దుల్లా, మొదలగు వందమంది యువకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సి వెంకట్రాముడు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని భాష సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కే బాబురావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విశ్రాంత పోలీసు అధికారి జోగి జాన్ సదానందం డిసిసి అధ్యక్షులు కె బాబురావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని తేలిపోయిందని, ప్రాంతీయ పార్టీలకు పోలవరం ప్రాజెక్టు కల్పవృక్షంలా మారిందని 10 సంవత్సరములైన టిడిపి వైసిపి పార్టీలు పూర్తి చేయలేదంటే అది వారి చేతగాని పాలనకు నిదర్శనమని బాబురావు విమర్శించారు. అనంతరం కర్నూలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ జిలాని భాష మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని సర్వనాశనం చేయాలని చూస్తుందని ఈ ప్రజాస్వామ్య దేశంలో నియంత పాలన చేస్తామంటే దేశ ప్రజలు క్షమించరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ ఓ బి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాముడు మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాద్రి పాషా, డిసిసి కార్యదర్శులు అబ్దుల్ హై మొదలగు వారు పాల్గొన్నారు.

## 80 కుటుంబాలు టీడీపీలో చేరిక...



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల జోరు కొనసాగుతుంది. నందవరం మండలం హలహార్వి గ్రామానికిచెందిన80కుటుంబాలు సోమవారంఎన్డిఏఅభ్యర్థి డా బి.వి జయ నాగేశ్వర్ రెడ్డిఆధ్వర్యంలోటీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆయన పార్టీ కండువాలుకప్పిఆహ్వానించారు. పార్టీలో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు జగన్ దారిమల్లించారు



ఎమ్మిగనూరు ఏప్రిల్ 29 విభారె న్యూస్..మన ఊరు-మన బి.వి. కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు 07వార్డ్ ఎస్. సి. కాలనీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధులు సీఎం జగన్ దారి మళ్ళించారని విమర్శించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**